## క్లుప్తంగా

### మంత్రి, ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు : రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కాంగ్రెస్ మండల నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, కౌన్సిలర్లు మలిపెద్ది రజితరాంరెడ్డి, కారుపోతుల శిరీష శ్రీనివాస్‌గౌడ్, కార్యకర్తలు ఉన్నారు.

### ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికి సన్మానం

అడ్డగూడూరు : సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని సోమవారం మార్కెట్ మండల మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కలెట్లపల్లి శోభన్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

### వీరేశంకు శుభాకాంక్షలు

రామన్నపేట : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను పట్టణ కాంగ్రెస్ నాయకులు సోమవారం నకిరేకల్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంపీటీసీ వనం హర్షిణీచంద్రశేఖర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, మినుముల సందీప్‌కుమార్, తెల్ల శేఖర్, గోవర్ధన్, అజారుద్దిన్, కేశవదాసు ఉదయ్ పాల్గొన్నారు.

### విరాళం అందజేత

బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ పునఃనిర్మాణంలో భాగంగా గ్రామానికి చెందిన మందాల మల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు మాజీ ఎంపీటీసీ మందాల రామస్వామి, మందాల రవీందర్ రూ.51,116లను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పూడూరు నవీన్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్‌యాదవ్, పోచంరెడ్డి, సింహారెడ్డి, అంజనేయులు, రమేష్‌గౌడ్, నవీన్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కుంభంను కలిసిన న్యాయవాదులు

భువనగిరి క్రైం : భువనగిరి ఎమ్మెల్యేగా గెలుపొందిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని భువనగిరి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గోదా వెంకటేశ్వర్లుగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు కలిసి సన్మానించారు. కలిసిన వారిలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు హరినాథ్‌గౌడ్, నిసంగి విద్యాసాగర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

### క్రికెట్, వాలీబాల్ కిట్ల పంపిణీ

బొమ్మలరామారం : మండలంలోని మైలారం గ్రామ యువతకు సోమవారం గ్రామానికి చెందిన బండ నవీన్‌కుమార్ తన స్వంత నగదుతో క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాల్లో కార్తీక మాస పూజలు

- అభిషేకాలు, వ్రతాలు నిర్వహించి కార్తీకదీపాలు వెలిగించిన భక్తులు

భువనగిరి : కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో పట్టణంలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాల వద్ద భక్తులు బారులుదీరారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించారు. ఇందులో భాగంగా స్థానిక శ్రీ పార్వతి సమేత దక్షణేశ్వర స్వామి దేవాలయలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రత్నపురం శ్రీశైలం, కౌన్సిలర్ రత్నపురం బలరాం, పూజారి గోవర్ధన్, ఆలయ కోశాధికారి దోపనాటి మురళీ, కొంచెం విజయ్, మల్లీకార్జున్, బాలకిషన్, సతీష్, నవీన్, వెంకటేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాలేరు లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే స్థానిక రెడ్డివాడలోని శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆత్మకూరు(ఎం) : కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు ఆలయాల్లో సాయంత్రం పెద్దఎత్తున్న మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు.



భువనగిరి : దక్షణేశ్వరస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు



ఆత్మకూరు(ఎం) : శ్రీరామలింగేశ్వర ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

రాజాపేట : కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని రఘునాథపురం శివాలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శనిగల రవివర్మ, చంద్రశేఖరశర్మ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, నాయకులు బూరెల శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రామన్నపేట : కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల పరిసరాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. ధ్వజస్తంభాలపై ఆకాశ దీపాలను వెలిగించారు.

సంస్థాన్‌నారాయణపురం : కార్తీకమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని రాచకొండలో గల స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు గుంటోజు చంద్రశేఖరాచారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాచప్ప సమితి అధ్యక్షుడు బద్దుల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేశం, కేశెట్టి దశరథ, దండోజు చిన్నసత్యనారాయణ, జ్ఞానేశ్వర్, శరత్‌చంద్ర పాల్గొన్నారు.



రాజాపేట : శివాలయంలో..



సంస్థాన్‌నారాయణపురంలో భక్తుల పూజలు



రామన్నపేట : వెల్లంకి శివాలయంలో..

### ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

రామన్నపేట : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కారణంగా ఉపాధి కోల్పోతున్న ఆటోడ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే.చాంద్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత ప్రయాణ పథకం హర్షణీయమని, కాని దానితో నష్టపోతున్న కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ఆటోకార్మికుల యూనియన్లతో చర్చలు జరపాలని కోరారు.

### కేసీఆర్ కోలుకోవాలని పూజలు

భువనగిరి : గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ సోమవారం పట్టణంలోని సాయిబాబా ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నల్లమాస రమేష్, సీనియర్ నాయకులు చందుపట్ల రాజేశ్వర్ రావు, నాయకులు బింగి జంగయ్య, కోల్లోజు వెంకటాచారి, సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ కొండోజు జంగాచారి ఉన్నారు.

### కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా క్రాంతి

ఆలేరురూరల్ : మండలంలోని శివలాల్‌తండాకు చెందిన కేతావత్ క్రాంతినాయక్‌ను కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. సోమవారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతులమీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో రామ్జీ నాయక్, అంజయ్య, విక్రమ్, మరళి, నరేష్, బోరిలాల్‌నాయక్, శ్రీనివాస్, కిషన్, సోములు, రాములు పాల్గొన్నారు.

# మోక్షానికి సులువైన మార్గం భగవద్గీత




భగవద్గీతపై అవగాహన కల్పిస్తున్న సభ్యులు

రాజాపేట : మోక్షానికి సులువైన మార్గం భగవద్గీత మాత్రమేనని త్రైత సిద్దాంత ప్రబోధ సేవా సమితి, జ్ఞానవేదిక సభ్యులు దేవేంద్ర, పంచాక్షరీ అన్నారు. సోమవారం మండలంలోని నెమిల గ్రామంలో త్రైత సిద్దాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించిన భగవద్గీత, అనుబంధ గ్రంథాలపై ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హిందూ దేశంలో భగవద్గీత చదవని మనిషిగాని, భగవద్గీత లేని ఇల్లుకాని ఉండకూడదని జ్ఞానధర్మ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భగవద్గీత చదవడంతో జ్ఞానచరన సాధ్యమవుతుందని తద్వారా యోగమాచరించి కర్మల నుంచి మోక్షం పొందే మార్గం సుగమం అవుతుందన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్దాంత ప్రబోధ సేవాసమితి, జ్ఞానవేదిక భువనగిరి, జనగామ, చేర్యాల, తొర్రూర్ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, శంకర్, అశోక్, ఉపేందర్, లింగస్వామి, సాయిరాజ్ , లత, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలి

మోత్కూరు : రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ దండబోయిన మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు గనగాని రాజేష్, బండ స్వరూప, మాజీ అధ్యక్షులు గనగాని యాదగిరి, కురుమేటి అంజయ్య, కురుమేటి గోవర్ధన్, దొండ వెంకన్న, దండెబోయిన మధు, రచ్చ సాగర్‌రెడ్డి, బండ వెంకట్‌రెడ్డి, మొగులగాని వెంకటేష్, దొండ దశరథ, డి.రమేష్, కె.యాదయ్య, సుధాకర్, సుమన్, రాజ్‌కుమార్, నరేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



జెడ్పీటీసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీటీసీలు

రామన్నపేట : కాంగ్రెస్ పార్టీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుత్తా నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు మదూరి జ్యోతీరామచందర్‌రావు, బడుగు రమేష్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లెల పెంటయ్య, పీఆర్ ఏఈ బి.గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన సోమవారం మొదటిసారిగా ఆలేరు పట్టణ కేంద్రానికి రావడంతో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందించడానికి సీఎం రేవంత్‌రెడ్డి హామీలన్నింటిని నేరవేరుస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి డీఎంహెచ్‌ఓ పరిపూర్ణచారి, గుట్ట డిపో అసిస్టెంట్ డీఎం హుస్సెన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ తోటకూర అనురాధ, ఎంపీపీ గందమల్ల అశోక్, గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, రాజపేట ఎంపీపీ జి.బాలమణి, ఏఎంసీ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతిప్రవీన్, మున్సిపల్ చైర్మన్ వి.శంకరయ్య, గుట్ట మున్సిపల్ చైర్మన్ సుధామహేందర్, వెంకటేశ్వర్లు, ఎజాజ్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

#### అయిలయ్యకు ఘన స్వాగతం..

ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు సోమవారం పట్టణంలోని రైల్వేగేటు చౌరస్తావద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకారపు మోహన్‌రావు, పేరపు సిద్దులు, మండల అధ్యక్షుడు కొంద్రాజు వెంకటరాజు, వెంకటస్వామి, వట్టిపల్లి సిద్ధిరాజు, ఎగ్గిడి శ్రీశైలం, టి.కుమార్ పాల్గొన్నారు.

#### బీర్ల అయిలయ్యను కలిసిన నాయకులు..

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను సోమవారం ఆలేరు పట్టణానికి వచ్చిన సందర్భంగా ఆలేరు పట్టణ నాయకులు ఆకవరం మోహన్‌రావు, దూడల మధు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

#### రెవెన్యూ డివిజన్‌గా చేయాలని వినతి

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆలేరులో అనేక సమస్యలు నెలకొన్నాయని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఎమ్మెల్యే ఐలయ్య రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తారని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేషం, కో కన్వీనర్ ఎండీ



ఆలేరురూరల్ : రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సలీం, జనార్దన్, వెంకటేష్, కుమార్, ఉప్పలయ్య, సుదర్శన్, ఆంజనేయులు, అడివయ్య పాల్గొన్నారు.

#### యాదాద్రీశుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత తొలిసారిగా యాదాద్రీశుడి ఆలయానికి వచ్చిన ఆయనకు ఆచార్యులు సంప్రదాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గర్భాలయంలో స్వయంభూ, ప్రతిష్ఠా అలంకారమూర్తులను దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ముఖ మండపంలోని సువర్ణ పుష్పార్చన మూర్తుల వద్ద అష్టోత్తర పూజలో పాల్గొన్నారు. శ్రీస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యేకు ఆచార్యులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయాధికారులు లడ్డూ ప్రసాదంతో పాటు శ్రీస్వామి వారి ఫొటోను అందజేసి, సన్మానించారు.

#### ఆటో కార్మికుల వినతి

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ఆటో కార్మికులు సోమవారం వినతిపత్రం అందజేశారు. మహాలక్ష్మి పథకంతో ఆటోలకు గిరాకీ తగ్గిందని, యాదాద్రి కొండపైకి నడిపే హామీని సైతం నెరవేర్చాలని వినతిలో కోరారు. వారిలో ఆటో కార్మికులు సాగర్ల బాలురాజు, గడమీది దేవేందర్‌గౌడ్, మొగులయ్య, మన్సూర్‌పాషా, సత్తయ్య ఉన్నారు.

#### వీరభద్రస్వామి ఆలయంలో పూజలు

యాదగిరిగుట్ట రూరల్ : ఆలేరు ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన బీర్ల అయిలయ్య తన స్వగ్రామమైన మండలంలోని సైదాపురంలో పురాతన దేవాలయమైన శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో సోమవారం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి భక్తిశ్రద్ధలతో తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలేరు ప్రాంతానికి సేవకుడినై పనిచేస్తానని, ఆరు గ్యారంటీలను తప్పకుండా కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. అనంతరం పలువురు నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్‌గౌడ్, సర్పంచ్ బీర్ల శంకర్, ఉపసర్పంచ్ దుంబాల సురేఖ వెంకట్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు యాకుబ్, కానుగంటి చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి రాము, తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : ఎమ్మెల్యేకు శ్రీస్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఉద్యోగులు

#### ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

ఆత్మకూరు(ఎం) : ఆలేరు ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల అయిలయ్యను కాంగ్రెస్ మండల నాయకులు సోమవారం యాదగిరిగుట్టలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కలిసిన వారిలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశంగౌడ్, నాయకులు కట్టికోల హన్మంతుగౌడ్, ఎద్దు వెంకటేశ్వర్లు, జన్నాయికోడె యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్ : పూజలు నిర్వహిస్తున్న బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులు, నాయకులు



ఆత్మకూరు(ఎం) : ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# ప్రమాదకరంగా లోలెవల్ కాజ్‌వేలు

- బిక్కేరువాగుపై ఏళ్ల క్రితం నిర్మాణాలు
- చిన్నపాటి వర్షానికే కాజ్‌వేలపై ప్రవహిస్తున్న వరద
- శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని బిక్కేరువాగుపై 30ఏళ్ల క్రితం నిర్మించిన లోలెవల్ కాజ్‌వేలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. దీంతో వరదల సమయంలో కాజ్‌వేలపై ప్రయాణించాలంటే ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని ఆయా గ్రామాల మధ్య బిక్కేరు వాగు ప్రవహిస్తుంది. ఈ వాగు ఉధృతంగా ప్రవహించినప్పుడల్లా.. వాగు అవతలి, ఇవతలి గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వాగుకు ఒకవైపు మోటకొండూరు మండలం కొండాపురం, వాగుకు మరోవైపు ఆత్మకూరు(ఎం) మండలంలోని కాల్వపల్లి, సింగారంతో పాటు రాయిపల్లి, కాల్వపల్లి, మొరిపిరాల, ఆత్మకూరు (ఎం), కొరటికల్, పోతిరెడ్డిపల్లి, రహీంఖాన్‌పేట, కప్రాయపల్లి, ఉప్పలపహాడ్, మొదుభావిగూడెం గ్రామాలు ఉన్నాయి.

#### శిథిలావస్థకు చేరిన కాజ్‌వేలు..

మండలంలోని ఆత్మకూరు(ఎం)–మొరిపిరాల, ఆత్మకూరు(ఎం)–కొరటికల్, రహీంఖాన్‌పేట–పోతిరెడ్డిపల్లె గ్రామాల మధ్య సుమారు 30ఏళ్ల క్రితం బిక్కేరువాగుపై లోలెవల్ కాజ్‌వేలను నిర్మించారు. ఇవి నిర్మించి చాలాకాలం అవుతుండడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నారు. అయినా అధికారులు నూతనంగా నిర్మించకుండా, గుంతలయమంగా మారిన వాటికి మరమ్మతులు చేపట్టకుండా వదిలేయడంతో వరదల సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాజ్‌వేలపై ఆయా గ్రామాల ప్రజలు తప్పని పరిస్థితిలో రాకపోకలు సాగించాల్సి వస్తుంది.

#### తప్పని ఇబ్బందులు..

బిక్కేరువాగుపై ఉన్న కాజ్‌వేలు లోలెవల్‌లో ఉండడంతో చిన్నపాటి వరదలు వచ్చినప్పుడు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఎక్కడి గ్రామాల ప్రజలు అక్కడే ఉండాల్సి వస్తుంది. వాగు అవతల వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు పొలాల వద్దకు వెళ్లకుండా గ్రామంలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిక్కేరు వాగుపై శిథిలావస్థలో ఉన్న లోలెవల్ కాజ్‌వేలను తొలగించి ఎత్తులో నూతనంగా నిర్మించి వరదల వల్ల వచ్చే సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



పోతిరెడ్డిపల్లె వద్ద కాజ్‌వేపై ప్రవహిస్తున్న బిక్కేరువాగు వరద (ఫైల్)



పోతిరెడ్డిపల్లె వద్ద శిథిలావస్థకు చేరిన లో లేవల్ కాజ్‌వే

#### వాగు వస్తే ఇబ్బందులు పడుతున్నాం



వాగు వచ్చినప్పుడల్లా రైతులందరం చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఎటువెళ్లలేక గ్రామంలోనే ఉండిపోతున్నాం. బిక్కేరు వాగుపై కాజ్‌వేలు తక్కువ ఎత్తులో ఉన్నాయి, వాటి ఎత్తును పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 30ఏళ్ల కింద లోలేవల్ కాజ్‌వేలు నిర్మించారు. అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి.

– నాగుల దేవేందర్, పోతిరెడ్డిపల్లె

#### కాజ్‌వే శిథిలావస్థకు చేరి గుంతలు ఏర్పడ్డాయి



కొరటికల్ గ్రామ పరిధిలో బిక్కేరువాగు ఉంది. ఈ వాగుపై నిర్మించిన కాజ్‌వే లోలేవల్‌లో ఉంది. ప్రస్తుతం కాజ్‌వే శిథిలావస్థకు చేరి గుంతలమయంగా మారింది. చిన్నపాటి వర్షానికే వరదనీరు కాజ్‌వే ప్రవహిస్తుంది. గుంతలమయంగా మారిన కాజ్‌వేపై వరదల సమయంలో కొత్తవారు ప్రయాణిస్తే గుంతల్లో పడే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించాలి.

– గాదిపెల్లి ఉదయ్‌కుమార్, కొరటికల్

### 20 నుంచి దరఖాస్తుల స్వీకరణ

భువనగిరిటౌన్ : నూతనంగా ఓటుహక్కు నమోదు చేసుకునేందుకు ఈనెల 20నుంచి జనవరి 5వతేదీ వరకు దరఖాస్తు స్వీకరించనున్నట్లు భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20నుంచి చనిపోయిన వారి ఓట్లు తొలగింపు, మార్పులు, చేర్పుల కోసం చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ సమాచారంపై ముమ్మరంగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ బూత్ స్థాయిలో ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపేయిన్ నిర్వహించాలన్నారు. శని, ఆదివారాల్లో కూడా అర్జీలు స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి రుక్సోనోద్దీన్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అంజిరెడ్డి

# ఈకేవైసీ, బయోమెట్రిక్‌కు మహిళల బారులు



భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఈకేవైసీ, బయోమెట్రిక్ చేయించుకునేందుకు బారులుదీరిన మహిళలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం మహిళలు బారులుదీరారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తానని ఎన్నికల గ్యారంటీల్లో ప్రకటించడంతో ఈకేవైసీ, బయోమెట్రిక్ చేయించుకునేందుకు అధిక సంఖ్యలో గ్యాస్ ఏజెన్సీల వద్దకు తరలివచ్చారు.

### మాలధారులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న దాత

చౌటుప్పల్ : పట్టణంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంతో పాటు శ్రీబాలాజీ రామకృష్ణ ఆలయంలో సోమవారం పలువురు భక్తులు అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో ఆయా దేవాలయాల కమిటీ అధ్యక్షులు, మాలధారులు, దాతలు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

సంస్థాన్‌నారాయణపురం : మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన నిరుపేద ముద్దం రామక్క సోమవారం మృతి చెందింది. దీంతో గ్రామ సర్పంచ్ దోనూరు జైపాల్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.